


## శ్రీ సుదర్శన వీరాంజనేయస్వామి ఆలయంలో లక్ష మల్లెలార్చన



కావలి, జులై 7 ప్రభాతవార్త కావలి పట్టణం విష్ణాలయం వీధిలో వేంచేసి వున్న శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీకాంత స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుదర్శన వీరాంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి లక్ష మల్లెలార్చన ఎంతో వైభవంగా జరిగింది. ఆలయ అనువంశిక అర్చకులు నారాయణం రామాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సుదర్శన వీరాంజనేయస్వామికి లక్ష మల్లెలార్చన జరిగింది. భక్తులు పాల్గొని లక్ష మల్లెలార్చనను తిలకించి పులకించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు ఈ ప్రాంతంలో మారుమోగాయి.

## శ్రీధర్ రెడ్డిని కలిసిన బీద రవిచంద్ర



**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, ఆదివారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవించంద్ర కలిశాడు. ఈ సందర్భంగా వారు పలు అంశాలను చర్చించారు.

## విద్యను వ్యాపారంలా చూడొద్దు...విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేలా ఉండాలి !



**కావలి, జులై 7 ప్రభాతవార్త** విద్యను వ్యాపారంలా చూడకుండా విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేలా పాఠశాలలు పనిచేయాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) పిలుపునిచ్చారు. కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని గూగుల్ కిట్స్ ఇంటర్నేషనల్ పాఠశాలను ఆదివారం ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గురువుల బాధ్యత, విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో అక్కడ చప్పట్ల వర్షం కురిసింది. ఎమ్మెల్యే కావ్య అధ్యాపకుడుగా పనిచేసిన వైనాన్ని గుర్తు చేస్తూ అనర్ఘళంగా మాట్లాడారు. విద్యను వ్యాపారంగా చూసే పాఠశాలలు అనుకున్న లక్ష్యాలు సాధించలేవన్నారు. అందువల్ల విద్యార్థుల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు,రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కండ్లగుంట మధుబాబునాయుడు, ఆలా శ్రీను, వెంకటేశ్వర్లనాయుడు,జవంగుల మల్లికార్జున, జనసేన సీనియర్ నేత యం.వి.సిద్దు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు పొంగళ్ళు



**వరికుంటపాడు,జులై7,ప్రభాతవార్త :** గ్రామ దేవతలైన శ్రీఅంకాళమ్మ,పోలేరమ్మ తల్లులకు ఆదివారం మండలంలోని విరువూరు పంచాయతీ మారుతీనగర్ వాసులు పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈసందర్భంగ మహిళలు పెద్దఎత్తున డప్పు వాయిద్యాల మద్యఊరేగింపుగ అమ్మవార్ల గుడుల వద్దకు చేరుకొని ప్రదక్షణలు నిర్వహించి పొంగళ్ల పొంగించారు.అనంతరం అమ్మవార్లకు నైవేద్యాలు,కాయా కర్పూరం సమర్పించారు.తమ గ్రామంలో సంవృద్దిగ వర్షాలు కురిసి పాడి పంటలు పండి ఎలాంటి రోగాలు దరిచేరనీయకుండా చూడాలని మొక్కుకున్నారు.ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన వారు సైతం గ్రామానికి చేరుకొని ఈపొంగళ్లలో పాలు పంచుకున్నారు.బంధువులు తరలి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది.

## వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం



**వింజమూరు,జులై7,ప్రభాతవార్త :** మండలం ఆరవీటి కిస్తీపురం గ్రామంలో ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలు పాపనబోయిన శీనయ్య-వెంకట సుబ్బమ్మ దంపతులుస్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని కళ్యాణవేదికపై కి తెచ్చి శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు మ హబూబ్‌బాషా, సీనియర్ నాయకులు దాట్ల కృష్ణారెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వర్లు, పి.కామే ష్, వెంకటేశ్వర్లు , వెంకటప్రసాద్, రాచాల సురేష్, నాగరాజు, పచ్చిపాల వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగా అభివృద్ధికి కృషి చేస్తా : మంత్రి ఆనం




**నెల్లూరు,జులై 7, ప్రభాతవార్త – వైద్యం** జిల్లాలో వైద్య రంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్రదేవాదాయ శాఖ మంత్రి ఆనం రమనారాయణ రెడ్డి తెలియజేశారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నెల్లూరు ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

**మంత్రికి ఘన స్వాగతం పలికిన వైద్యులు..** మంత్రి పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా వైద్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో వైద్యుల సేవలు అమోఘం.. కరోనా వైరస్ నిర్మూలనలో భారత వైద్యులు, శాస్త్రవేతలు పాత్ర కీలకం.. కరోనా సమయంలో తాను ఒక బాధితుడినేనని, ఈ రోజు ఆనందంగా జీవిస్తున్నానంటే దానికి కారణం వైద్యులే. సమాజంలో వైద్యులది ప్రత్యేక స్థానం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో జిల్లాకు ఏదైనా చేయాలని తపనతో నెల్లూరు జిల్లాకు ఏసీ సుబ్బారెడ్డి వైద్య కళాశాలను మంజూరు చేయించే అవకాశం నాకు దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. త్వరలో జిల్లాకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను ఆహ్వానించి జిల్లాలో వైద్యరంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఖజానా ఖాళీ చేసిన వైసిపి



**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త** రాష్ట్ర ఖజానాని పూర్తిస్థాయిలో వైసిపి ప్రభుత్వం ఖాళీ చేసిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆదివారం నగరంలోని దివ్యాంగులు, వికలాంగులు పింఛను పెంపుకు హర్షిస్తూ తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో చెవిటి, మూగలు ఆనందోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మి నాయుడు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం సామాజిక వికలాంగుల దివ్యాంగుల పింఛన్లను పెంచి ఇంటి వద్దనే అందించామన్నారు. మేము పెట్టిన వ్యవస్థ వల్లే టిడిపి నాయకులు పింఛన్లు అందించారని వైసిపి నాయకులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో దాదాపు 20 మంది అవ్వతాతలను చంపింది వైసిపి ప్రభుత్వమే. వాలంటీర్ వ్యవస్థ లేకుండానే కేవలం సచివాలయ సిబ్బందితోనే ఒకే రోజులో ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేశామని తెలియజేశారు. మానవత్వం లేకుండా రాజకీయ లబ్ది కోసం అవ్వాతాతల ప్రాణాలను పణంగా పెట్టారు. రాజకీయాల కోసం ఏం చేయడానికైనా వైసిపి నాయకులు సిద్ధంగా ఉన్నారు. అడ్మినిస్ట్రేషన్ అంటే చంద్రబాబుదే. వైసిపి రాష్ట్రానినన అధోగతిపాలు చేసింది. చంద్రబాబు అనుభవం కూటమి శక్తి సామర్థ్యాలతో రాష్ట్రాన్ని, రాష్ట్ర బిడ్డల భవిష్యత్తును బాగు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మన్నెం పెంచలనాయుడు, అనంతనేని బాబు చౌదరి పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం



నెల్లూరు అర్బన్, జులై 7, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఎపిఆర్ఎస్ఎ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై కార్యవర్గ సభ్యులుతో చర్చించారు. నెల్లూరు జిల్లాలో ప్రప్రథముగా రెవెన్యూ శాఖ తరపున రెవెన్యూ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్ళగానే పరిష్కరించిన జిల్లా కలెక్టర్ హరినారాయణన్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల తరపున సమావేశం మొదట్లో అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్‌ల అడహక్ పదోన్నతుల విషయంలో 2017 – 18 సంవత్సరంలో సిసిఎల్ఎ ద్వారా ఆమోదం పొందియున్న అర్హులైన డిప్యూటీ తహశీల్దార్‌ల జాబితా నుండి వరస క్రమంలో సీనియారిటీ ప్రకారం అడహక్ తహశీల్దార్లుగా పదోన్నతులు కల్పించవల్సి ందిగా కలెక్టర్‌ని కోరేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. కామ్రేడ్ సుధాకర్ ప్రసాద్ వర్ధంతిని 2024 సంవత్సరం సెప్టెంబర్ 27వ తేది నెల్లూరులో జరిపేందుకు ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల విషయం గురించి కార్యవర్గ సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, జిల్లా కార్యదర్శి కె. డానియల్ పీటర్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. మురళి కోశాధికారి సతీష్, స్వప్న, బాలకోటమ్మ, శేషయ్య ప్రదీప్, అనిల్ కుమార్ యాదవ్, కృష్ణ ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, ఎస్కె గయాజ్‌లుతో పాటు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక సరఫరాకు మార్గదర్శకాలు ఖరారు



**జులై 8వ తేది నుంచి జిల్లాలో నూతన ఇసుక విధానం**
**అమలు మూడు స్టాక్ పాయింట్లు నుంచి**
**వినియోగదారులకు అందించే ఏర్పాటు**
**మర్రిపాడు మినగల్లు పల్లిపాడు స్టాక్ యార్డ్‌ల నుంచి సరఫరా**
**రోజుకు ఒక్కొక్క వ్యక్తి 20 టన్నులకు మించకుండా సరఫరా**
**టన్నుకు రూ. 370 చొప్పున ఇసుక విక్రయం**
**ఇసుక సరఫరా పై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
**జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**

**నెల్లూరు అర్బన్, జులై 7, ప్రభాతవవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో వినియోగదా రులకు జులై 8వ తేది సోమవారం నుంచి ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. జిల్లాలో మూడు స్టాక్ యార్డులలో ప్రస్తుతం 1,75,301 టన్నుల ఇసుక అందుబాటులో ఉందని తెలియజేశారు. మర్రిపాడులో 1,25,211 మెట్రిక్ టన్నులు మినగల్లులో 41,885 మెట్రిక్ టన్నులు పల్లిపాడులో 8205 మెట్రిక్ టన్నులు ప్రస్తుతం సరఫరాకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఇసుక సరఫరా పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్గదర్శకాలను రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. సేధు మాధవన్, సబ్ అదనపు ఎస్పి సౌజన్య, రెండు డివిజన్ల డిఆర్‌డిఓలు జిల్లా గనుల శాఖ అధికారి తదితర జిల్లా స్థాయి ఇసుక కమిటీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా లయన్స్‌క్లబ్ నూతన కమీటి ప్రమాణస్వీకారం

### బుచ్చి లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్‌గా తిరివీధి సుబ్రమణ్యం



**బుచ్చి జులై 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో బుచ్చిరెడ్డిపాళెం నూతన లయన్స్ క్లబ్ కమీటి ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిఎంజిఎఫ్ లయన్ జిల్లా గౌవర్నర్ 316 జె ఎం.గౌతమ్, పిఎంజిఎఫ్ లయన్ హానరీ కమీటి చైర్మన్‌గా చైర్మన్ బి.వి రవికుమార్, పాస్టు రిజియన్ చైర్మన్ డి.వి శరత్‌బాబు, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ టి.వి కిషోర్‌కుమార్, క్యాబినెట్ సెక్రటరీ పి.జనార్ధన్‌రావు, క్యాబ్‌నెట్ సెక్రటరీ బి.పార్ధసారదీ, జోన్ చైర్మన్ సౌజన్య, జోన్ చైర్మన్ ఎన్.కిరణ్, వ్యవహారించారు. లయన్స్ క్లబ్ నూతన కమీటి అధ్యక్షులుగా తిరివీధి సుబ్రమణ్యం, వైస్ ప్రెసిడెంట్‌గా రాచూరు మాల్యాద్రి, రెండోవ వైస్ ప్రెసిడెంట్‌గా దర్శి చిన్ని నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా టి .సాయిమోహన్, ట్రెజరర్‌గా సరాబు వెంకట నాగేశ్వరరావు, జాయింట్ ట్రెజరర్‌గా టి .లక్ష్మీ బాస్కర్‌రావు, జిఎంటి గా బి .వెంకటేశ్వర్లు, టిఎస్‌టిగా తిరివీధి రాజేంద్రప్రసాద్, ఎల్‌సిఐఎఫ్‌గా ఎంఎస్‌జి లయన్ పైడా.రవీంద్రబాబు, జిఎల్‌టి. టి సుధాకర్, ఎంసిసి లయన్ జి. సూర్యనారాయణ, ఎంసిసి ఆర్. సత్యనారాయణ, క్లబ్ అడ్మినిస్టేషన్ లయన్ తిరివీధి సుబ్రమణ్యం, గ్రేటర్ కమీటి చైర్మన్ ఎంఎమ్‌జి దర్శి. బాల నరసింహరావు, ప్రమాణ స్వీకారం చేశారు.ఈకార్యక్రమంలో అతిధులు గవర్నర్ ఎం.గౌతమ్, చైర్మన్.బి.వి రవికుమార్ మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినప్పటి నుండి అనేక సేవాకార్యక్రమాలు అద్బుతంగా చేశారని ప్రశంసించారు. అలాగే నూతన కమీటి కూడా తమ పదవి కాలంలో మంచి సేవా కార్యక్రమాలు చేయాలని అతిధులు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నూతన కమీటి ప్రెసిడెంట్‌ని, కమీటి సభ్యులను పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎస్ కళ్యాణ మండపం అధినేత తిరివీధి రాధాకృష్ణయ్య, శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ అధినేత నేల నూతల శ్రీదర్, సీనియర్ బిజెపి నాయకులు యినుగూరు బాలయ్య, లయన్స్ క్లబ్ మెంబర్లు దర్శి బాల నరసింహారావు, నితిని గుప్తా ,సప్తగిరి వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు పాల్గోన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

నెల్లూరు క్రైం, జులై 7, ప్రభాతవార్త రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక వేదాయపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. సుమారు 55 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తిని రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. సంఘటన వివరాలు తెలుసుకున్న రైల్వే ఎస్ఐ పాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## వైభవంగా రొట్టెల పండుగ జరిగేందుకు ఏర్పాట్లపై పరిశీలన



**నెల్లూరు టౌన్, జులై 7, ప్రభాతవార్త** ప్రఖ్యాతి గాంచిన రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన జిల్లా కేంద్ర మైన నెల్లూరు నగరం దర్గా మిట్ట వద్ద వెలసి ఉన్న బారా షాహీద్ దర్గా- స్వర్ణాల చెరువు వద్ద రొట్టెల పం డుగ ఏర్పాట్లను సంబంధిత వివిధ శాఖల అధికారులతో కలిసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆది వారం పరిశీలించారు. ఈనెల 17నుంచి ప్రారంభమై ఈనెల 21వ తేదీ వరకు రొట్టెల పండుగ జరుగు తుం దని అన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ పండుగలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుండి లక్షల సంఖ్యలో భక్తులు, పర్యటకులు వస్తారని అందరికి ఎలాంటి అసౌకర్యంలేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని అన్నారు. రొట్టెల పండుగకు సంబంధించి ఎప్పటికప్పుడు నిత్యం స్థానిక ముస్లిం పెద్దలతో కలిసి పర్యవేక్షించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూ చించారని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఈనెల 12వ తేదీ లోపల పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని అన్నారు. రొట్టెల పండుగను పూర్తి స్థాయిలో మంత్రులు నారాయణ, ఆనం రామ నారాయణరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అధికారుల సహకారంతో విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, సయ్యద్ సమీ, షాబీర్ ఖాన్, అబూబకర్, రసూల్, జాఫర్, ఆశిక్ ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**చేజర్ల జులై 7 ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల కష్టాలు తెలుసుకొని వారికి దివ్యాంగుల పెన్షన్ 3 వేల నుండి 6 వేలకు పెంచడంతో సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి మండల కేంద్రమైన చేజర్ల ఎస్సి కాలనీలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవరపు హజరత్తయ్య ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం హజరత్తయ్య మాట్లాడుతు దివ్యాంగుల పెన్షన్ 6 వేలు రూపాయాలు చేయాలని మందకృష్ణ మాదిగ చంద్రబాబునాయుడుకు సూచించడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎన్నికల హామిలలో భాగంగా పెన్షన్లు పెంచి మాట నిలబెట్టుకోవడం పై సిఎం చంద్రబాబునాయుడుకి,మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు ,ఎంఆర్‌పిఎస్‌నాయకులు పాల్గొన్నారు.

## కట్టుబడిపాళెం బస్సు షెల్టర్ : మధ్యలో కాలువ పూడ్పించండి



**బుచ్చి జులై 7 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని కట్టుబడిపాళెం 1 వవార్డులో ఇటీవల డ్రైన్ లో మురికి నీరు పోవుటకు డ్రైన్ నిర్మాణం బస్సు షెల్టర్ మధ్యలో పగలగొట్టడం జరిగిందని దళిత బహుజన సమాఖ్య మాజీ గౌరవాద్యక్షులు ఎస్‌వి రమణయ్య తెలిపారు.అయితే పగలగొడ్డిన డ్రైన్ పూడ్చ నందున బస్సు షెల్టర్ నిరూపయోగంగా మారి ప్రజలకు ఉపయోగపడకుండా పోయిందని ఆయన తెలిపారు.బుచ్చి నగరపాలక పంచాయితీ కమీషనర్ స్పందించి కాలువ పూడ్పించి బస్సు షెల్టర్ ఉపయోగపడేలా చేయాలని ఆయన కోరారు.

## వావిలేరులో ఉచిత వైద్యశిబిరం



**చేజర్ల జులై 7 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని వావిలేరు గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ గోనుగుంట రాంబాబు ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆదూరుపల్లిలో ఉన్నటువంటి మానసా క్లీనిక్ వైద్యులు సుబ్రమణ్యం ఈ వైద్యశిబిరంలో పాల్గొన్నారు. వైద్యశిబిరంలో పాల్గొన్న గ్రామస్తులకు బిపి,షుగర్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. చిలంకూరు రమేష్, అనంతనేని పెంచలయ్య, గోనుగుంట శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ పోటీలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయం



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సాంప్రదాయ పోటీలను చౌదరిపాళెం గ్రామస్తులు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని చౌదరిపాళెంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సేద్యపు ఎద్దుల బండలాగు పోటీలను ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. ఎమ్మెల్యేకు చౌదరిపాళెం గ్రామస్తులు, పోటీల నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు.సాంప్రదాయ పోటీలు నిర్వహించడానికి వాతావరణం కూడా సహకరించిందన్నారు. ఒక పండుగ వాతావరణం నెలకొనిందన్నారు.గ్రామస్తుల ఆనందోత్సాహాల మధ్య పిల్లలు, పెద్దలు ఈ పోటీలను తిలకించడానికి తండోపతండాలుగా తరలిరావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. గోమాతల విశిష్టతలపై ఆయన అవగాహన కల్పించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సేద్యపు ఎద్దుల బండలాగు పోటీలను తిలకించేందుకు భారీ ఎత్తున ప్రజలు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకుడు మధురెడ్డి, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలుగా షేక్ అర్షియాబేగం



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలుగా షేక్ అర్షియాబేగం నియమితులయ్యారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఆమెను నియమిస్తూ ఉత్తర్వులు పంపారు. షేక్ అర్షియాబేగంకు పలువురు అభినందనలు తెలిపారు.

## మదీనా ఉడ్ కార్వింగ్ వర్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



(ఫోటో...కెవిఎల్ 10)

కావలి, జులై 7 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని మానికల వారి వీధిలో నూతనంగా స్థాపించిన మదీనా ఉడ్ కార్వింగ్ వర్క్ షాపును కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూసే దానికన్నా యువకులు తమలో దాగి వున్న నైపుణ్యతను చాటిచెప్పేలా స్వయం శక్తితో ఎదగాలని కోరారు. ఉడ్ కార్వింగ్ వర్క్ షాపులోని యంత్రాల పనితీరును యజమాని మస్తాన్‌బాషా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ వ్యాపారం దినదినాభివృద్ది చెంది పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు.

## టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగంను అభినందించిన ఎమ్మెల్యే



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన షేక్ అర్షియాబేగంకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శాలువ కప్పి అభినందించారు. ఆదివారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కావ్య నివాసానికి వెళ్లి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముస్లింలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఎమ్మెల్యే తనపై వున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధ్యక్షురాలు పదవికి వన్నె తెస్తానని,పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ఆమె తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరిలు ఆమెకు అభినందనలు తెలిపారు.

## కలిగిరిలో ఘనంగా యంఆర్‌పియస్ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**కలిగిరి, జూలై07, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలిగిరిలో ఆదివారం యంఆర్‌పియస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, అదేవిదంగా యంఆర్‌పియస్ వ్యవస్తాపక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి.కలిగిరిలోని ఆరనఅండ్‌బి బంగ్లా సెంటర్లో జరిగిన ఈ వేడులకు మండలం లోని అన్నిగ్రామాలనుండి యంఆర్పఇయస్ నాయకులు కార్యకర్తలు హాజరైనారు.ముందుగా యస్సీ ఒవర్గీకరణ ఉద్యమంలోఅశువులు బాపిన అమర వీరులకు జోహార్లు తెలిపిన అనంతరం మాదిగల ఆత్యగౌరవ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం మందక్రిష్ణమాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలోమందక్రిష్ణమాదిగ ఉద్యమాల ద్వారా సాదించిన ఆరోగ్యశ్రీపథకము, వృద్దాప్య పించన్లు, వికలాంగులు తీసుకుంటున్నరు. 6000లు పించన్‌లు తదితర ఫతకాలను గుర్తు చేసుకున్నారు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్ధాపక దినోత్సవం



**సీతారామపురం జులై 7 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురం లోని బిట్ 2 సచివాలయం పరిధిలోని ఎస్‌సి కాలనీలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్ధాపక దినోత్సవం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ కొడవటి కంటి కిరణ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్బంగా కిరణ్ మాట్లాడుతు ఎస్‌సి వర్గీకరణతోనే అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర బారతదేశంలో సుదీర్గంగా నడుస్తున్న అతిపెద్ద ఏకైక సామాజిక ఉద్యమం ఎంఆర్‌పిఎస్ మాత్రమేనని అన్నారు.సమాజంలో నెలకొని వున్న సామాజిక ఆర్దిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక మానవత్వం సాధించడమే ఎంఆర్‌పిఎస్ ఉద్యమ గమ్యమని సమాజ హితం కోసం పునరంకితం అవుతామని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు రాజేష్,సూర్యా,తేజా, పవన్, నాగరాజు, బాబు, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



## టివిఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ నిత్యావసర వస్తువులు వితరణ



**కావలి రూరల్, జులై 7 ప్రభాతవార్త :** టివిఎస్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు తన సొంత నిధులతో కావలి వెంగళరావునగర్‌కు చెందిన తాళ్ళూరు సురేష్ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ సందర్భంగా తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాళ్ళూరు సురేష్ గత కొన్ని సంవత్సరాల క్రితం యాక్సిడెంట్‌కు గురై మంచానికే పరిమితమై జీవనోపాధి లేక ఎంతో ఇబ్బందులు పడుతుండటంతో తన వంతు సహాయంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం చేయడం జరిగిందన్నారు. తన జీతంలో కొంత భాగం ప్రతి నెల ఇటువంటి అభాగ్య కుటుంబాలకు సహాయం చేయడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వీలైనంత వరకు ఇలాంటి వారికి తోచిన సహాయం చేయాలన్నారు. ట్రస్ట్ సెక్రటరీ గాదిరెడ్డి హరనాథ్, జెవివి కోశాధికారి టి.సుబ్బరాయశర్మ, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, జాగో సంస్థ అధ్యక్షులు జమీర్, గుణకల శివయ్య, గాదిరెడ్డి మురళీకృష్ణ, అమిరిశెట్టి హజరత్తయ్య, కత్తి శ్రీనివాసులు, దామిశెట్టి బాలసురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతి గృహానికి అదనపు భవనాలకు సిఫార్సు



**నెల్లూరు టౌన్, జులై 7, ప్రభాతవార్త :** నెల్లూరు గనరంలోని భక్తవత్సల నగర్‌లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహానికి అదనపు భవనాల నిర్మాణం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి మరియు సాధికార అధికారి వై.వెంకటయ్య పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఈ వసతి గృహాన్ని సందర్శించారు. బాలికలకు సరిపడు గదులు కోసం అదనపు భవన నిర్మాణాలు ఆవశ్యకతను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహ ఆవరణాన్ని, బాలికల గదులను పరిశీలించారు. వసతి గృహ విద్యార్థినులతోనూ, వసతి గృహమునకు విచ్చేసిన తల్లిదండ్రులతోనూ విద్యార్థినుల సంక్షేమం గురించి చర్చించారు. ఎన్ఎంఎంఎస్ సాధించిన మన్విత కృష్ణని ఆయన అభినందించారు. అలాగే మిగిలిన విద్యార్థులను ప్రోత్సహించారు. వసతి గృహ విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టారు. వసతి గృహం నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహం బాలికలతోనూ వసతి గృహ సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ వసతి గృహంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.

## జనహితవాత్సల్య ఆశ్రమానికి నిత్యవసర సరుకులు సరఫరా



**నెల్లూరు టౌన్ ,జులై 7, ప్రభాతవార్త :** నెల్లూరు వసంతోపు సెంటర్‌లోని జనహిత వాత్సల్య ఆశ్రమం నందు ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవీ సాంబశివరావుకి, నమ్మకంటి గౌతమ్ పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమానికి అవసరమైన నిత్యవసర సరుకులను అందజేశారు. మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు పిమళ, ప్రపుల్ల, నారాయణరాజు, విజయమ్మ, సురేష్ పాల్గొన్నారు. పుట్టిన రోజు వేడుకలకు హంగు ఆర్భాటాలకు పోకుండా డబ్బులు వృధా చేయకుండా అనాథ బిడ్డలను మంచిగా ఆదరించే వాత్సల్య ఆశ్రమానికి ప్రొవిజన్స్ అందజేసిన కలిగిరి పీహెచ్‌సీ సచివాలయం హెల్త్ సెక్రటరీ బి.కుమాఇ, భర్త హజరత్తయ్యలను ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు అభినందించారు. తల్లి, తండ్రి లేని పిల్లలను మంచిగా తీర్చిదిద్దుతున్న వాత్సల్య యాజమాన్యం సేవలను ప్రశంసించారు.

## ఏపీఎస్‌పీడీసీఎల్ మొబైల్ యాప్ సేవలు వినియోగించుకోవాలి




**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** నెలవారీ కరెంటు బిల్లులు చెల్లించే విద్యుత్ వినియోగదారులు ఏపీఎస్‌పీ డీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా ఈ బిల్లులు చెల్లించాలని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి అన్నారు. స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఏపీఎస్‌పీ డీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పరిధిలో ప్రస్తుతం ఆర్‌బీఐ ఆదేశాల ప్రకారం యూపీఐ సర్వీస్ ప్రొవైడర్‌లు అయిన ఫోన్‌పే, పేటీఎం, అమేజాన్, గూగుల్‌పే ద్వారా కరెంటు బిల్లుల చెల్లింపులు ప్రస్తుతం నిలిపివేయడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ వినియోగదారులకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డిజిటల్ పేమెంట్ బిల్ డెస్క్ ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించేలా సంబంధిత ట్రాన్స్‌కో డీఈలు, ఏఈలు ట్రాన్స్‌కో సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు.

## దాతకు ఘన సన్మానం



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో ఆదివారం బ్రహ్మానంద తీర్థస్వామి వారి 7వ పుణ్యారాధన కార్యక్రమం సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లు వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చెన్నైకు చెందిన బాలు సుధాకర్, సుగుణ దంపతులు వ్యవహరించారు. ఈ మేరకు ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ఉభయకర్త బాలు సుధాకర్‌ను శాలువా, పుష్పమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థస్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## విద్యుద్దీపాల వెలుగులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** దివంగత నేత , మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక జాతీయ రహదారిలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహం , మైథిలీ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహాలకు పార్టీ నాయకులు, అభిమానులు విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. రాత్రి వేళల్లో ఈ విద్యుద్దీపాలు ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సోమవారం దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మండల వైసీపీ పార్టీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. కోవూరు మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నారు.

## బ్రాహ్మణపల్లిలో డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నేడు

**మర్రిపాడు,జులై7,ప్రభాతవార్త :** మండలంలోని బ్రాహ్మణపల్లిలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిస్తారని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఉదయం 9గంటలకు బ్రాహ్మణపల్లిలో జరిగే వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొంటారని, 9.30గంటలకు మండల కేంద్రమైన మర్రిపాడులో రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొంటారని, 10.30గంటలకు ఆత్మకూరు ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండ్‌లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా మందాకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**కావలి రూరల్, జులై 7 ప్రభాతవార్త :** మహాజన నేత మందాకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఆదివారం కావలి పట్టణం ట్రంకురోడ్డులో వున్న డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ జెండాను మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆవిష్కరించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఒక కుల సంఘంగా ఏర్పడి సమాజం కోసం ఉద్యమాలు చేసి ఈ సమాజానికి ఎంతో మేలు చేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,అగ్రవర్ణాల పేదలకు ఎటువంటి అన్యాయం జరిగినా ఎమ్మార్పీఎస్ తన వంతు పాత్ర కీలకంగా పోషించి ప్రభుత్వ మెడలు వంచి వారికి న్యాయం జరిగే విధంగా ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. గత 30 సంవత్సరాలుగా చెరగని నాయకత్వంతో ఒక దృఢమైన కులసంఘం ఏదైనా వుంటే అది భారతదేశంలో ఎమ్మార్పీఎస్ ఒక్కటన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా నాయకురాలు జానకి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కత్తి శివయ్య, కావలి పట్టణ అధ్యక్షులు చేవూరు వరప్రసాద్, బోగోలు మండల అధ్యక్షులు దావులూరు జార్జి, నవీన్, చేవూరు రాజేష్, చక్రవర్తి, శివ, అక్కిలిగుంట శ్యామ్యూల్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు విరాళంగా అందజేసిన జెపి




**ఆత్మకూరు,జులై7,ప్రభాతవార్త :** పవన్‌కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్న జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచన మేరకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జె.పి.ప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని 11వ వార్డులోని నిరుపేద కుటుంబమైన కొలగాని పెంచలమ్మ కుటుంబానికి ఆదివారం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. జనసేనపార్టీ ఐటి కోఆర్డినేటర్ పులిపాటి అనిల్‌కుమార్, నియోజకవర్గ ఉధ్య క్షుడు దాడి భానుకిరణ్, జనసేన నాయకులు మాధవ, వంశీ, బాలాజీ, కిరణ్, పాటి రాఘవేంద్ర, పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్యను పరామర్శించిన చల్లా



**వింజమూరు, జులై 7, ప్రభాతవార్త :** మండలంలోని ఆరవీటి కిస్తీపురంకు చెందిన రాచాల నాగయ్య అనారోగ్యంతో మంచానికే పరిమితం కావడంతో ఆదివారం టిడిపి జిల్లా కార్యనిర్వాహకకార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు దాట్ల కృష్ణారెడ్డితో కలసి నాగయ్య నివాసినికి వెళ్ళి పరామర్శించారు. నాగయ్య అనారోగ్యపరిస్థితికి చలించిపోయిన చల్లా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ పరంగా సాయమందిస్తామని తెలిపారు. ఈకారక్రమంలో టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు మహబూబ్‌బాషా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు



**వరికుంటపాడు,జూలై7,ప్రభాతవార్త :** ఎంఆర్‌పిఎస్ ఏర్పడి నేటితో 30సంవత్సరాలు కావడంతో అలాగే ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణమాదిగ జన్మదినం సందర్భంగ స్థానిక మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కోకన్వీనర్ తాతపూడి దేవిడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్‌ను కట్‌చేసి ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ఎంఆర్‌పిఎస్ ఎన్నో ఏళ్ళగ ఎస్‌సి వర్గీకరణ.కోసం పోరాటం సాగిస్తు మాదిగ జాతి బిడ్డలకు అండగ నిలబడిందని కొనియాడారు. ఈవ్యవస్థను స్థాపించి దళితులకు అండగ నిలిచిననేత మందాకృష్ణ మాదిగని అన్నారు. సమాహితంకోసం ప్రజా ఉద్యమాలు చేపడుతు ముందుకు సాగుతున్న మందాకృష్ణ మాదిగ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎంఆర్‌పిఎస్ నేతలు చేవూరి రవితేజ,కొండిపోగు ప్రసాద్,కాకి అంకయ్యశేషం రమేష్,పక్కా శ్రీనివాసులు,కాకి హరి,ప్రభాకర్,ఎస్‌వంత్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించండి : వీరాస్వామి

**వలేటివారిపాలెం జూలై 7, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని ఘనంగా నిర్వహించాలని మండల వైసీపీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి వైసీపీ శ్రేణులకు విజ్ఞప్తిచేశారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలను ఉదయం 9గం॥లలోపు శుభ్రపరిచి పూలమాలలవేసి ఘనంగా నివాళులు అర్పించాలని సూచించారు. అదేవిధంగా విగ్రహాలు లేనిచోట ఆయన చిత్రపటాలను ఆవిష్కరించి నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. అనంతరం 10గం॥ ప్రాంతంలో మండల కేంద్రమైన వలేటివారిపాలెంలో నిర్వహించే జయంతి ఉత్సవకార్యక్రమంలో విరివిగా కార్యకర్తలు సర్పంచ్‌లు,ఎంపీటీసీలుతోపాటు పార్టీలోనూ ప్రభుత్వంలోనూ వివిద హోదాల్లో ఉన్న ప్రతినిధులంతా హాజరుకావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మౌనిక,జెడ్పీటీసీ ఇంటూరి భారతి తదితర ప్రముఖులు హాజరవుతారని ఆయన సూచించారు.

## బస్సు ఢీకొని డ్యాన్స్ మాస్టర్ దుర్మరణం

**మనుబోలు, జులై 7, ప్రభాతవార్త :** చెన్నై- కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై కొండూరు సత్రం, కొమ్మలపూడి మధ్యలో లారెన్స్ గ్యాస్ ఫ్యాక్టరీ వద్ద స్కూటీని ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో గూడూరుకు చెందిన డ్యాన్స్ మాస్టర్ మనుబోలు సురేష్‌కుమార్ రెడ్డి దుర్మరణం చెందాడు. ఈ సమాచారం తెలుసుకుని ఎస్సై అజయ్‌కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గూడూరు బాలాజీనగర్‌కు చెందిన డ్యాన్స్ మాస్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి అతని స్నేహితుడు పి. ప్రశాంత్‌కుమార్‌లు స్కూటీలో గూడూరు నుండి నెల్లూరుకు బయలుదేరారు. ఆదివారం ఉదయం 6.30గంటల సమయంలో వీళ్లు వెళ్తున్న మార్గంలో వెనుక నుండి ప్రైవేటు ట్రావెల్ బస్సు అతి వేగంగా వచ్చి స్కూటీని ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్యాన్స్ మాస్టర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. వెనుకాల కూర్చున్న అతని స్నేహితుడు ప్రశాంత్‌కుమార్‌కు స్వల్ప గాయాలు అయ్యాయని ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి ఎస్సై అజయ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.


## 51వ సారి రక్తదానం చేసిన తాటికొండ నవీన్



**కావలి, జులై 7 ప్రభాతవార్త :** స్వర్గీయ తాటికొండ రామమూర్తి తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు లైఫ్‌లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ కావలి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో 51వ సారి రక్తదానం చేశారు. పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ తాటికొండ నవీన్ అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాతల సహకారంతో ఐదు రాష్ట్రాలలో లైవ్‌బ్లడ్ అందజేస్తున్నారన్నారు. ఈ రోజు ఆయన తండ్రి వర్ధంతి సందర్భంగా 51వ సారి రక్తదానం చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. వారి కుటుంబ నేపథ్యంలో భాగంగా జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు యం.మాలకొండారెడ్డి, రక్తదాత తాటికొండ నవీన్, ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి.కృష్ణయ్య, నవీన్, ఉపాధ్యాయులు మహేష్, మేడం కాటంరెడ్డి, మధురెడ్డి, దివి మాలకొండయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది, లైఫ్‌లైన్ ఫౌండేషన్ సభ్యులు హేమ, శశాంక్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# నమ్మకద్రోహం చేశారు : ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా

**అనంతసాగరం,జులై7,ప్రభాతవార్త :** వైసిపి నాయకులు తనకు నమ్మకద్రోహం చేశారని సోమశిల గ్రామ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2021లో సర్పంచ్ ఎన్నికల్లో వైకాపా లోనే రెండు వర్గాలు, టిడిపి నామినేషన్లు వేశామన్నారు. టిడిపి ఎన్నికల నుంచి తప్పుకోవడంతో వైకాపాలోని రెండు వర్గాల పెద్దలు గుండుబోయిన ఈశ్వరయ్య వర్గానికి రెండున్నర, తనకు రెండున్నర సంవత్సరాల కాలం ఒప్పందం కుదిర్చారన్నారు. 2021నుండి 2023 వరకు గుండుబోయిన ఈశ్వరయ్య గ్రామ పంచాయతీ పాలన కొనసాగించారని రెండున్నర సంవత్సరం పూర్తికావడంతో సెప్టెంబర్‌లో తనకు అప్పగించారన్నారు. ఈశ్వరయ్య పంచాయతీ పాలనలో 35లక్షలు నిధులు దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు పది లక్షల రూపాయలు కేటాయించిందని దానిలో తనకు 5లక్షలు ఇస్తామని పెద్దలు ఒప్పందం కుదిర్చారన్నారు. 5లక్షలు కూడా ఇవ్వలేదని వారిని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేదన్నారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జులై వరకు 8లక్షల రూపాయలు ఖర్చు పెట్టానన్నారు. ఈ ఎన్నికల్లో వైకాపా ఓడిపోవడంతో స్థానిక అధికార తెలుగుదేశంపార్టీతో ఆ వర్గం జతకట్టారన్నారు. ఆ వర్గం ఏపార్టీ గెలిస్తే ఆవైపు చస్తుందని ఆయన విమర్శించారు. వలసవెళ్ళే నాయకులను అధికారపార్టీ నాయకులు ఎలా ప్రోత్సహిస్తారని ప్రశ్నించారు. గ్రామ పాలనపై ఇటీవల పెద్దలతో తనకు 8లక్షలు రావాల్సిన మొత్తం గురించి అడగ్గా 2021 లో ఈశ్వరయ్య వర్గం చేసిన పనులకు బిల్లులు మంజూరు చేశారని తర్వాత తనకు రావాల్సిన బకాయిలు చూస్తామని చెప్పారన్నారనిఆయన పేర్కొన్నారు. 2021లో తూతూ మంత్రంగా పనులు ఆవర్గం చేసిందని ఆరోపించారు. జులై 4వ తేదీన 15వ ఆర్థిక సంఘ నిధుల్లో 1.75లక్షల రూపాయలు డ్రా చేశారన్నారు. 2021నుంచి2023 ఆగస్ట్ వరకు జరిగిన గ్రామ పంచాయతీ పాలనపై ఆడిట్ నిర్వహించే జిల్లా



పంచాయతీ అధికారికి వినతిపత్రం జేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అన్నలూరు బాలకృష్ణ పాల్గొనారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**నెల్లూరు టౌన్, జులై 7, ప్రభాతవార్త :** నెల్లూరు నగరం అయ్యప్ప గుడి సమీపంలోని డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ నగర్‌లో ఆదివారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంపల నాగేశ్వరరావు మాదిగ గుంటగాని ఏలియా మాదిగ, శరత్ మాదిగల సంయుక్త ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పీ రాష్ట్ర సీనియర్ నాయకులు మంద పెంచలయ్య మాదిగ హాజరై మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జెండాను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994జులై 07వ తేదీన ఒంగోలు జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 20 మంది యువకులతో ఆవిర్భవించడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే కాకుండా వికలాంగుల, వితంతువు, వృద్ధుల, ఒంటరి మహిళ కోసం, రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి మానవీయ కోణంలో ఉద్యమాలు చేయడం జరిగిందని తద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫలాలు నేడు కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా పేద ప్రజలందరికి అందుతున్నాయని అన్నారు. కృష్ణమాదిగ దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా ముందుగా ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజపాడల్లో నడుస్తూ ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా నేటికి 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని దేశంలోని యావత్తు మాదిగ జాతి ఆయనకు రుణపడి ఉన్నారని గుర్తు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి మద్దతిచ్చి మందకృష్ణ మాదిగ మాదిగల మద్దతు ప్రభుత్వాలు అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీ తీర్మాణం చేసి కేంద్రానికి పంపాలని, కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు త్రికరణ శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. దేశంలో శాంతితో ఉద్యమానికి దిక్సూచి మార్గదర్శి అయిన మందకృష్ణ మాదిగ 59వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ వెంకయ్య మాదిగ, ప్రసాద్ మాదిగ, ధారాసేన మాదిగ, రఫీ, గంపాల కిరణ్, మంద కరుణ, మంద నరేంద్ర, నవీన్, మంద మసానతనయ్య, చెరుకూరి కిరణ్, కొమరాల ప్రసాద్, తిరుపతమ్మ, మంద వెంకమ్మ, తులసి, బుర్రి చిరంజీవి, గోల దేవానందంబాబు, బద్రి ప్రభుదాసు, అధిక సంఖ్యలో దండోరా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## వంద కోట్లతో బిట్రగుంటలో ఆర్‌వోబి నిర్మాణం



**బిట్రగుంట, జులై 7 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే ఎల్‌సి గేటు 144 స్థానంలో సుమారు వంద కోట్ల రూపాయలతో ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరలో చేపడతామని రైల్వే శాఖ గతిశక్తి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ పి.వి.రమణ రావు చెప్పారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులతో ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని, నిర్మాణపు డిజైన్ మ్యాప్‌ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 50 వరకు ఆర్‌వోబిలు, ఆర్‌యుబిలు నిర్మాణం చేపడతామన్నారు. బిట్రగుంటలో చేపట్టే ఈ ఆర్‌వోబి నిర్మాణానికి గతంలో రూపొందించిన అంచనాల మేరకు నిర్మాణ వ్యయం ప్రస్తుతం వంద కోట్ల వరకు అవసరమవుతాయని చెప్పారు. మలుపులు లేకుండా గేటుకు తూర్పున నేరుగా ఈ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. దీనికి అవసరమయ్యే రైల్వే స్థలాన్ని తాము స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆర్‌అండ్‌బి, ప్రైవేట్ వ్యక్తుల స్థలాలు ఏ మేరకు అవసరమవుతాయో సత్వరమే సర్వే చేయాలన్నారు. కాగా ఎన్నో సంవత్సరాల నుండి 144 ఎల్‌సి గేటు స్థానంలో ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వస్తున్న వినతులకు స్పందించి అధికారులు ప్రయత్నాలు ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. అయితే నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు జిల్లాకు చెందిన వారు త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది. చీఫ్ ఇంజనీర్ వెంట గతిశక్తి ఎడిఇ ఎన్.నజీర్, ఆర్‌అండ్‌బితో పాటు వివిధ శాఖల డివిజన్ అధికారులు కూడా పాల్గొన్నారు.

## బ్రాహ్మణ మహాసంఘం నూతన కార్యవర్గం ఎంపిక



**కావలి రూరల్, జులై 7 ప్రభాతవార్త** కావలి బ్రాహ్మణ మహాసంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం కావలి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సుమారు 120 మంది హాజరయ్యారు. కావలి బ్రాహ్మణ మహాసంఘం నూతన అధ్యక్షులుగా పి.వి.ఎస్.ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులుగా యం.చంద్రశేఖర్, ఎన్.మధుసూదనరావు, పురోహిత విభాగ ఉపాధ్యక్షులుగా టి.వెంకటేశ్వర్లు, అర్చక సంఘం ఉపాధ్యక్షులుగా కె.శేషగిరిరావు ,జి.వి. చంద్రశేఖర్, బి.గోపాలకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులుగా టి.శ్రీనివాసులు, ఎ.వి.రమణమూర్తి, కోశాధికారిగా ఆర్.వి.కళాధర్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారి ఎస్.రాజేంద్రకుమార్ ప్రమాణస్వీకారం చేయించారు. బ్రాహ్మణ సంఘం అన్ని విభాగాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో జరిగిన సేవా కార్యక్రమాలను అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్ వివరించారు. ఈ సమావేశంలో కావలి బ్రాహ్మణ మహా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అల్లూరులో ఎమ్మార్పీఎస్ నూతన జెండా ఆవిష్కరణ



**అల్లూరు, జులై 7 ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం అల్లూరు అరుంధతీయవాడలో ఎమ్మార్పీఎస్ నూతన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కత్తి శీనయ్య మాదిగ పాల్గొని నూతన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు దర్శిగుంట కోటయ్య, కావలి తేజ, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గంలో అల్లూరు వాసులకు చోటు



**అల్లూరు, జులై 7 ప్రభాతవార్త** బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక నెల్లూరు ఆర్టీసి బస్టాండ్ పక్కన వున్న డిఎస్ఆర్ కళ్యాణమండపంలో నిర్వహించారు. అల్లూరు మండల బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా కామకోలను వెంకట రాధాకృష్ణను, కార్యవర్గ సభ్యులుగా గూడ సుధాకర్, దూళిపాళ గోపాల్, కాళహస్తి రాధాకృష్ణ, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శిగా అన్నదాత రమాదేవి, జిల్లా అర్చక సమాఖ్య విభాగంలో ఉపాధ్యక్షులుగా ముక్తిరాళ్ళ అనిల్‌శర్మ, జిల్లా అర్చక పురోహిత విభాగంలో ఉపాధ్యక్షులుగా ఉదయగిరి ఫణిసాగర్ దీక్షితులు, యువజన విభాగంలో ఉపాధ్యక్షులుగా కారుమంచి కార్తీక్ శర్మ, కార్యవర్గ సభ్యులుగా కోదాటి నాగార్జున శర్మ, కారుమంచి సుబ్బారావులను అల్లూరు వాస్తవ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇష్టపడి చదివితే భవిష్యత్తుకు బంగారు బాటే



**నెల్లూరు టౌన్ ,జులై 7, ప్రభాతవార్త** విద్యార్థులు ఇష్టంతో చదివితే భవిష్యత్తు బంగారు బాటే అవుతుందని సాంఘిక సంక్షేమ శాఖ నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ ఉపసంచాలకులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య అన్నారు. నెల్లూరు నగరం బట్వాడి పాలెంలోని జగ్జీవన్ బవన్ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని బాలికలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులు చదువు పట్ల ఏకాగ్రత పెట్టి చక్కగా చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. మంచి భవిష్యత్తు కావాలి అంటే అది విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు. విద్యార్థి దశలో ఇష్టంతో కష్టపడి చదివితే ఆ తర్వాత భవిష్యత్తు అంతా ఉజ్వలమే అవుతుందన్నారు. సక్రమ మార్గంలోని నడిచి తల్లిదండ్రులకు, గురువుకు పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి హజరత్తయ్య, జిల్లా వెల్ఫేర్ సంఘ నాయకులు రాజ్యలక్ష్మి, బషీర్ పాల్గొన్నారు.

## పట్టణ అధ్యక్షురాలుగా అర్షియా బేగం

**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం పట్టణ అధ్యక్షులుగా షేక్ అర్షియా బేగంని నియమించినట్లు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఐఆర్‌సిఎస్‌కి ఫ్రీజర్ విరాళం



**నెల్లూరు, జులై 7, ప్రభాతవార్త – వైద్యం** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నెల్లూరు జిల్లా శాఖలో ఉన్న మొర్గు (శీతల సేవ పేటిక) ప్రాజెక్టుకి ముత్తుకూరు రోడ్‌లో ఉన్న వైవి లైన్స్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీ సెక్రటరీగా ప్రమాణం స్వీకారం చేయుచున్న చలువాది వివేకానంద ఆయన సతీమణి శిరష, వారి తల్లి దండ్రులు జ్ఞాపకార్థంగా లక్ష రూపాయిలు విలువ గల శవపేటికని ఆదివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ కార్యదర్శి పి. మస్తానయ్య, మొర్గు ప్రాజెక్టు కన్వీనర్ ఏ. సాయిరాం వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ తలసేమియా ప్రాజెక్టు కో కన్వీనర్ షేక్ పర్వీన్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ శ్రీరంజని రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వింజమూరు, జులై7, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వింజమూరులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వింజమూరు మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అధ్యక్షులు ఎం. సుధాకర్, జి.సురేష్‌ల ఆధ్వర్యంలో బంగ్లాసెంటర్, అశోక్‌నగర్, అరుందతీయవాడ, నేరేడుపల్లి, గుండెమడకల , తక్కెళ్ళపాడు గ్రామాల్లో వేడు కలను నిర్వహించారు. స్థానిక బంగ్లాసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధనకై అశువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగా లను స్మరించుకుంటూ మాదిగల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమం న్యాయబద్ధమైన అంశమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటైనప్పటికీ మానవీయ ఉద్యమ పితామహుడు మంద కృష్ణమాదిగ సారథ్యంలో అనేక ఉద్యమాలకు ఊపిరిపోసుకొని ఆరోగ్యశ్రీ, వృద్ధులు, వితంతువుల పెన్షన్‌పెంపు, వికలాంగుల పెన్షన్ పెంపు ఇలా ఎన్నో ఉద్యమ ఫలితాలను సాధించారన్నారు. ఈకార్యక్రమంలో వడ్లపల్లి కృష్ణయ్య, మందా సుజాత, మల్లెల తిరుమలేశు, గోచిపాతల ఆనందరావ్ తదితరులు పాల్గొన్నారు.

## బండేపల్లి గ్రామంలో గంగమ్మ జాతర



**మనుబోలు, జులై 7, ప్రభాతవార్త** బండేపల్లి గ్రామంలో గంగమ్మ జాతర ప్రారంభమైంది. ఆదివారం రాత్రి గంగమ్మ కొలుపుతో ఉత్సవాలను ప్రారంభించారు. ఈ గ్రామంలో 13 సంవత్సరాల క్రితం గ్రామ జాతరను జరుపుకున్నారు. మరలా యాదవ కమిటీ ఆధ్వర్యంలో గంగమ్మ జాతరను నిర్వహించడం విశేషం. అందులో భాగంగా ఆదివారం రాత్రి గంగమ్మను ప్రతిష్ఠించుకుని వీరతాళ్ళు వేశారు. గ్రామానికి తూర్పుగా చెరువుకట్టవద్ద ఉన్న పోతురాజుకు సోమవారం పొంగళ్ల పెట్టుకుంటారు. అందులో భాగంగా బండేపల్లి గ్రామం గంగమ్మ జాతరతో కళకళలాడుతుంది. ఊర్లో పంచాయతీ కార్యాలయం వద్ద అమ్మని టెంపుల్ రెండు వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే చెరువు దగ్గర ఉన్న పోతురాజు గుడి వద్ద కూడా విద్యుత్ దీపాల అలంకరణ ఆదివారం రాత్రి దగదగ వెలుతూరులో స్వామివారిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో సోమవారం సాయంత్రం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గంగమ్మ, పోతురాజు ఉత్సవాలను వీక్షిస్తారు. ఈ కార్యక్రమానికి మనుబోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పి.రామకృష్ణయ్య, కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ వద్దినేని మస్తాన్‌నాయుడు ఈ కార్యక్రమానికి విచ్చేస్తారు. బండేపల్లి యాదవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరిగేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ముస్లింలపంక్షన్‌లో ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం/కందుకూరు జూలై 7, ప్రభాత వార్త :** కందుకూరు పట్టణంలోని 6వ వార్డులో ఆది వారం జరిగిని ముస్లింల చిన్నారుల పంక్షన్ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. షేక్ కరీముల్లా, ముస్తఫా కుమారుడు, కుమార్తెల 'అకికా పంక్షన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. పట్టణపార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ మున్నా, పఠాన్ షౌకత్, మస్తాన్, మద్దుల నరేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మానంద తీర్థ స్వామివారి పుణ్యారాధన



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో ఆదివారం బ్రహ్మానంద తీర్థ స్వామివారి 7వ పుణ్యారాధన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు ఈ సత్యానంద ఆశ్రమ అభివృద్ధికి బ్రహ్మానంద తీర్థ స్వామివారు చేసిన కృషిని ప్రత్యేకంగా తెలియజేశారు. ఆశ్రమాన్ని , ఆశ్రమ పరిసరాలను పచ్చదనంతో నిండేలా స్వామి ప్రత్యేక దృష్టి సారించేవారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుని దర్శనం పొందుటకు ధ్యాన యోగంకు మించినది మరొకటి లేదన్నారు. ఆధ్యాత్మిక రంగంలో సూక్ష్మ పరిశీలన చేసే వ్యక్తి మనస్సును స్వాధీన పరచుకుని అంతరమున సత్యాన్వేషణ సాగించాలన్నారు. ఆధ్మాత్మిక సమపార్జనకు మానవ కర్తవ్యం ఆధ్మాత్మిక శక్తి వలన ప్రజలకు కలుగు భౌతిక ఆధ్మాత్మిక లాభమే అనంతములన్నారు. మనస్సును స్వాధీనము చేసుకుంటే సాధకులకు అంతరమున ఆధ్మాత్మిక శక్తి కలుగుతుంద న్నారు. ప్రధానంగా భౌతిక ధనము కంటే ఆధ్మాత్మిక ధనము చాలా గొప్పది అన్నారు. ధనం ఉన్నా ఆరోగ్యపూర శరీరం లేనివాడు ఐహిక సుఖాన్ని పొందజాలడన్నారు. ధైర్యం , ఓర్పు అంతరేంద్రియ నిగ్రహం, దొంగతనం, బుద్ధి, విద్య, సత్యం , కోపం వంటి లక్షణాలను ప్రతి మానవుడు అనుష్టించాలన్నారు. ఈ విశ్వమంతా ఓంకారమయమే అని ఒక్కమారు ఉచ్చరించినంత మాత్రాన సర్వోన్నత స్థానమునుగొనిపోవు మహా మంత్రమే ఓంకారమన్నారు. ఈ కార్యక్రమంలో అవధాని కోట రాజశేఖర్, నరసింహారెడ్డి, డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, పురుషోత్తమ తీర్థ స్వామీజీ వారు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## పిసి అల్లూరు రాజును పరామర్శించిన మేకపాటి



**సీతారామపురం జులై 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురంలో బిటి 1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజు సోదరుడు కుమారుడు శివకుమార్‌రాజు అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. అతని పార్థివదేహానికి పూలమాలలు వేసి ఉదయగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగిన మైకంలో వ్యక్తిపై దాడి

**కలిగిరి, జూలై07, ప్రభాతవార్త;** తాగిన మైకంలో ఒ వ్యక్తిపై దాడి చేసిన సంఘటన మండల కేంద్రమైన కలిగిరిలో జరిగింది. కలిగిరి పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కలిగిరి మండలం తెల్లపాడుకు చెందిన వెంకట రమణయ్య అనేవ్యక్తి మద్యం పూటుగా తాగి కలిగిరి లోని ఎర్రతోటలో గ్రాపిక్ నిర్వాహితుడు శ్రీనివాసా చారిపై కత్తితో దాగి చేసి పరారైనాడు . స్థానికులు దాడిచేసిన వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించడంతో నిందితునిఅదుపోలోనికి తీసుకొని కేసు నమోదు చేసినట్లు యస్ఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. కాగా నిందితుడు దాడికి ముందుకూడా పలువురితో గోడవలకుదిగినట్లు స్తానికులు తెలిపారు.

## వైభవంగా నేలటూరు పాలెం కాపుల పట్టాభిషేకం




**ముత్తుకూరు, జులై 7, ప్రభాతవార్త** మండలంలోని నేలటూరు పంచాయితీలోని పాలెంలో వైభవంగా ఆదివారం రామాలయం వద్ద నూతన కాపుల పట్టాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ వావిళ్ళ జనార్ధన్ హాజరయ్యారు. గ్రామస్తులందరూ కలిసి మొదటి కాపుగా కోలంగారి కనకయ్య రెండో కాపుగా బసవంగారి, ప్రభాకర్ మూడో కాపుగా చెంచింగారి పోలయ్య గ్రామ పెద్దలు కోడి సాంబశివయ్య వావిళ్ళ అంకయ్య ముక్కంటి రామయ్య ఎన్నిక కాపాడారని వావిల జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండూరు సురేష్ కోలంగారి నడిపి నరసింహ, వావిళ్ళ ఆంజనేయులు, చెంచింగారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## సాంప్రదాయ పోటీలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయం



**కావలి, జులై 7 ప్రభాతవార్త** సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సాంప్రదాయ పోటీలను చౌదరిపాళెం గ్రామస్తులు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని చౌదరిపాళెంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సేద్యపు ఎద్దుల బండలాగు పోటీలను ఎమ్మెల్యే కావ్య ప్రారంభించారు. ఎమ్మెల్యేకు చౌదరిపాళెం గ్రామస్తులు, పోటీల నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సాంప్రదాయ పోటీలు నిర్వహించడానికి వాతావరణం కూడా సహకరించిందన్నారు. ఒక పండుగ వాతావరణం నెలకొనిందన్నారు. గ్రామస్తుల ఆనందోత్సాహాల మధ్య పిల్లలు, పెద్దలు ఈ పోటీలను తిలకించడానికి తండోపతండాలుగా తరలిరావడం ఎంతో ఆనందంగా వుందన్నారు. గోమాతల విశిష్టతలపై ఆయన అవగాహన కల్పించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన సేద్యపు ఎద్దుల బండలాగు పోటీలను తిలకించేందుకు భారీ ఎత్తున ప్రజలు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకుడు మధురెడ్డి, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలపాలిట పెన్నిది కందుకూరు ఏరియా వైద్యశాల







**వలేటివారిపాలెం/కందుకూరుజూలై 7, ప్రభాతవార్త :** ప్రజలకు వైద్యసేవలు అందించడంలో కందుకూరు ఏరియా వైద్యశాల పేదల పాలిట పెన్నిదిగా నిలుస్తుంది. వలేటివారిపాలెం, లింగసముద్రం ,పొన్నలూరు, ఉలవపాడు, కందుకూరు, గుడ్లూరు ,శింగరాయకొండ తదితర ప్రాంతాలకు చెందిన అనేక మంది పేద, మద్య తరగతి ప్రజలు నిత్యం ఈ వైద్యశాలలో ఉచిత వైద్యసేవలు పొందుతున్నారు. దీంతో వారికి ఎంతో ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. అయినా అజమాయిషీ లోపభూయిష్టంగా ఉంది. పలువురు వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించడంలేదు. ఈ విషయమై నిజానిజాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

**వైద్యశాల సౌకర్యాలు:** 100పడకలుగల ఈ వైద్యశాలలో ఆర్థోపిడిక్, గైనకాలజీ, కంటివైద్యులు ,చర్మ వ్యాధులు, చిన్నపిల్లలు శస్రచికిత్స తదితర విభాగాలలో సుమారు 15మంది వైద్యులు పనిచేస్తున్నారు. వీరితోపాటు నర్సులు, లాబ్‌టెక్నిషియన్స్, అటెండర్లు, వాచ్‌మన్ సెక్యూరిటీ తదితర కేడర్లలో మరో 100మంది సహాయ సిబ్బంది ఉన్నారు. నిత్యం సుమారు 500మందిదాకా రోగులు ఈ వైద్యశాలను వివిద వ్యాధుల నిమిత్తం సందర్శిస్తుంటారు. ఇక్కడ అత్యవసర చికిత్సతోపాటు దయాలసిస్ సౌకర్యం అందుబాటులో ఉంది. తరచూ ప్రసవాలు, యాక్సిడెంట్లు, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు తదితర కేసులు వైద్యశాలకు వస్తుంటాయి.

**లోపిస్తున్న సమయపాలన:** వైద్యులతోపాటు వైద్యసిబ్బంది సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం 9గం॥లకు రావల్సి ఉండగా 11గం॥ల వరకూవస్తూనే ఉంటారు. దీంతో రోగులు క్యూలైన్‌లోనూ, ఆయా డాక్టర్ల గదులు వద్ద పడిగాపులు కాస్తుంటారు.

**అందుబాటులో లేని సీటీ స్కాన్:** వైద్యరంగంలో నేడు సీటీ స్కాన్ కీలకపాత్ర పోషిస్తుంది. పేషంట్ల ఆరోగ్య సమస్యను అదిగమించాలంటే సీటీ స్కాన్ తప్పని సరి. ఈ స్కాన్ అనంతరం రోగ నిర్ధారణ చేసి వైద్యం ప్రారంభించాలి. అయితే పెద్దహాస్పటల్‌గా పేరొందిన ఈ వైద్యశాలలో ఈ సౌకర్యం లేదు. దీంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు.

**డాక్టర్ కొరత:** చెవిముక్కు గొంతు వ్యాధులకు సంబందించి డాక్టర్ గత కొంతకాలంగా లేరు. దీంతో రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పైగా బదిరులుకు ధృవపత్రాలు ఇచ్చేనాధుడే లేడు. సదరం స్లాట్‌బుక్ కావడం లేదు. దీంతో వీరంతా ఒంగోలు, నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిరావడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అదేవిధంగా లాబ్ టెక్నీషియన్ పోస్టుఖాళీగా ఉంది. దీంతో వ్యాధి నిర్ధారణ పరీక్షల విషయంలో రోగులు అసౌకర్యానికి గురువుతన్నారు.

**అందుబాటులో సదరం క్యాంపు:** ప్రతి మంగళ, శుకృవారాలలో వైద్యశాలలో దివ్యాంగులకు సదరం క్యాంపు నిర్వహిస్తుంటారు. ఇందులో వైకల్యధృవీకరణ పత్రాల మంజూరు నిమిత్తం పరిశీలన జరుగుతుంది. ఇందుకోసం గతంలో ఎన్నో వ్యయప్రయాసల భరించి ఒంగోలు, నెల్లూరు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సివసు_ంది. ప్రస్తుతం ఇక్కడే సదరం సర్టిపికెట్ మంజూరవుతుండడంతో దివ్యాంగులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే దివ్యాంగుల పింఛను ప్రభుత్వం పెంచుతుండడంతో అనర్హులు సైతం ఇబ్బడిముబ్బడిగా దరఖాస్తు చేస్తున్నారు. సదరు ధృవపత్రం మంజూరు చేయిస్తామంటూ దళారులు దివ్యాంగులను మోసం చేస్తున్నారు. రూ.5వేలు నుంచి 25వేలు దాకా వసూలు చేస్తున్నారు. అర్హతగల దివ్యాంగుకి రొటీన్‌గా సర్టిపికెట్ మంజూరైతే తామే ఇప్పించినట్లుగా దళారులు చెప్పుకుంటున్నారు. ఇది వైద్యులుకు తలనొప్పిగా మారింది .దీంతోపాటు సిఫారసులు సైతం నిర్వహకులుకు తలనొప్పి కలిగిస్తుంది.

**డబ్బులిచ్చి మోసపోవొద్దు:** డాక్టర్ కళ్యాణ్ అర్హులందరికీ నిబందనలమేరకు 'మెడికల్ బోర్డు' ధృవపత్రాలు మంజూరు చేస్తుందని ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. ఏ ఒక్కరూ ఎవరికి డబ్బులు ఇచ్చి మోసపోవొద్దని ధరఖాస్తుదారులకు సూచిస్తున్నారు. ఈ విషయమై ఏవైనా ఇబ్బందులుంటే సంబందిత వైద్యాధికారులుకు పిర్యాదుచేయాలని ఆయన కోరుతున్నారు.

**సకలసౌకర్యాలు:** సూపరింటెండెంటు కందుకూరు ఏరియా వైద్యశాలలో సుశిక్షితులైన వైద్యులు, రోగనిర్ధా రణపరీక్షలు, బ్లడ్‌బ్యాంకు తదితర వసతులు , ఈఎన్‌టీ వైద్యులు మినహా అన్ని విభాగాలలో వైద్యనిపుణలు అందుబాటులో ఉన్నారని వైద్యశాల పర్యవేక్షణాధికారిణి డా॥ శకుంతల తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. సీటీస్కాన్ విషయంలోనూ, సిబ్బంది సమయపాలన పాటించడంలోనూ తగుచర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.